నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 11 సంచిక: 431 | శుక్రవారం, 2 ఆగస్టు 2024 | పేజీలు - 6 వెల: 3/-




# రాష్ట్ర మంత్రివర్గ సమావేశం..

## కొత్త రేషన్‌కార్డుల జారీపై కీలక నిర్ణయం




హైదరాబాద్ ,వాస్తవ తెలంగాణ న్యూస్ : అసెంబ్లీలోని కమిటీ హాల్‌లో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. దాదాపు రెండు గంటలకు పైగా జరిగిన ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ధరణి పేరును భూమాతగా మారుస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. క్రికెటర్ సిరాజ్, బాక్సర్ నిఖత్ జరీన్‌కు గ్రూప్-1 పోస్ట్ డీఎస్పీ ఉద్యోగాలు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది.కొత్త రేషన్ కార్డుల జారీకి కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించిన విధివిధానాల రూపకల్పనకు కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన రేషన్ కార్డుల జారీ విధివిధానాల సబ్ కమిటీ ఏర్పాటు కానుంది. రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ కార్డు విడివిడిగా ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. జీహెచ్ఎంసీలో ఔటర్ గ్రామాల విలీనానికి కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది ప్రభుత్వం. ఈ కమిటీలో సభ్యులుగా మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, సీతక్క వ్యవహరించనున్నారు.

# ఏపీ ప్రజలకు గుడ్‌న్యూస్..



## భారీగా తగ్గిన ధరలు..

ప్రస్తుతం ధరలు మండిపోతున్నాయి. నిత్యవసర వస్తువుల ధరలతో సామాన్యులు సైతం ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో ఏపీలో కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ప్రజలకు ఉపశమనం కలిగించే ప్రకటన చేసింది. నిత్యవసర వస్తువుల అయిన బియ్యం, కందిపప్పు, స్టీమ్డ్ బియ్యం ధరలను తగ్గించాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కీలక ప్రకటన చేశారు. అయితే మార్కెట్లో కిలో కింది పప్పు ధర రూ.160గా ఉండగా, 10 రూపాయలు తగ్గించింది. దీంతో ప్రస్తుతం కిలో పప్పు ధర రూ.150కి చేరింది. అలాగే కిలో బియ్యం ధర రూ.48 ఉండగా, ఇప్పుడు రూ.47కు చేరింది.ఇప్పుడు తగ్గించిన ధరలతో రైతు బజార్‌లో కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నామని ప్రభుత్వం తెలిపింది. ఈ తగ్గించిన ధరలతో గురువారం నుంచి విక్రయిస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్లను ఆదేశించినట్లు తెలిపారు. కాగా, రాష్ట్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన ఈ నెల రోజుల వ్యవధిలో బియ్యం, కంది పప్పు ధరలను రెండుసార్లు తగ్గించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చిందని ఆయన గుర్తు చేశారు.




# స్కిల్ యూనివర్సిటీకి సీఎం రేవంత్ శంకుస్థాపన..

## రూ. 100 కోట్ల నిధులు విడుదల



వాస్తవ తెలంగాణ న్యూస్ : రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్‌పేటలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి శంకుస్థాపన చేశారు సీఎం రేవంత్ రెడ్డి. ఈ స్కిల్ యూనివర్సిటీ కోసం 57 ఎకరాల స్థలం కేటాయించారు. 100 కోట్ల నిధులను విడుదల చేశారు. వచ్చే ఏడాది నుంచి ఇక్కడ అడ్మిషన్స్ ప్రారంభించనున్నారు. అంతకుముందు తెలంగాణ అసెంబ్లీలో స్కిల్ వర్సిటీ బిల్లుపై చర్చ జరిగింది. మహాత్మగాంధీ స్ఫూర్తిగా.. తెలంగాణలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. స్కిల్ వర్సిటీలో మొత్తం 17 కోర్సులను అందుబాటులోకి తీసుకొసా-మన్నారు. ఈ ఏడాది 6 కోర్సులు ప్రారంభిస్తామన్నారు. ఏడాదికి యావరేజ్ ఫీజు రూ.50 వేలుగా ఉంటుందన్నారు సీఎం రేవంత్. తెలంగాణ నిరుద్యోగ యువత కోసం ప్రభుత్వం స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తుందన్నారు మంత్రి శ్రీధర్‌బాబు. స్కిల్ యూనివర్శిటీ కోసం శాశ్వత క్యాంపస్‌ను ఏ ం ా ్ ట ు చేయబోతున్నామన్నారు. యు-వతకు ఉపాధితో పాటు రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. స్కిల్ యూనివర్సిటీ ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. అందరి సలహాలు, సూచనలు తీసుకున్నామన్నారు. అందరికి మేలు జరిగేలా స్కిల్ యూనివర్సిటీ ఉంటుందని వివరించారు. కొంతమంది వ్యక్తుల కోసమే ప్రైవేటు యూనివర్సిటీలను తీసుకువచ్చారని విమర్శించారు.

# శ్రీశైలంలో చంద్రబాబు పర్యటన..

## కృష్ణమ్మకు జలహారం

వాస్తవ తెలంగాణ న్యూస్ : సీఎం చంద్రబాబు శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్నారు. ఉదయం హెలికాప్టర్‌లో తాడేపల్లి నుంచి సున్నిపెంటకు వెళ్లారు. అక్కడి నుంచి రోడ్డు మార్గాన శ్రీశైలం వెళ్లారు. మంత్రులు నిమ్మల రామానాయుడు, బీసీ జనార్దన్ రెడ్డి, ఫరూక్, గొట్టిపాటి, ఎంపీ శబరి, ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి.. సీఎంకు స్వాగతం పలికారు. మల్లన్న ఆలయానికి చేరుకున్న చంద్రబాబుకు ఆలయ పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆ తర్వాత స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం చంద్రబాబుకు ఆలయ పండితులు తీర్థప్రసాదాలు అందజేసి వేదాశీర్వచనాలిచ్చారు. శ్రీశైలం ప్రాజెక్ట్ దగ్గర పరవళ్లు తొక్కుతున్న కృష్ణమ్మకు జలహారతి ఇచ్చి ప్రత్యేక పూజలు చేశారు చంద్రబాబు. అక్కడి నుంచి శ్రీ సత్యసాయి జిల్లాకు వెళ్లారు.మడకశిర మండలం గుండుమల గ్రామానికి చెందిన రామన్నకు స్వయంగా పెన్షన్ అందించారు. కుటుంబ సభ్యులతో ముచ్చటించారు. ఈ క్రమంలో ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. రామన్న కుమారులు కాళ్లు మొక్కగా.. చంద్రబాబు వద్దని వారించారు. మీరు కాళ్లు మొక్కితే నేను కూడా అదే పని చేయాల్సి ఉంటుందని సున్నితంగా తిరస్కరించారు. గుండుమల గ్రామమంతా కలియతిరిగారు చంద్రబాబు. బాగున్నారా అని మహిళలను ఆప్యాయంగా పలకరించారు. మల్బరీ రైతు రంగనాథ్ తోటతో పాటు మల్బరీ పంటను సీఎం పరిశీలించారు. అనంతరం ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొని.. ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. సంపద సృష్టించి దాన్ని ప్రజలకు పంచుతామన్నారు చంద్రబాబు. సీమలో కరువు లేకుండా చేయడమే తమ సంకల్పమన్నారు. ప్రజావేదిక కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడుతుండగా పదే పదే వర్షం పడింది. అయినా ప్రజలెవరూ వెళ్లిపోకుండా ప్రసంగాన్ని శ్రద్ధగా



# హబ్సిగూడ డివిజన్ లో సుడిగాలి పర్యటన చేసిన కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్





హబ్సిగూడ, ఆగస్టు 1( వాస్తవ తెలంగాణ ): హబ్సిగూడ డివిజన్ లో చేపట్టవలసిన అభివృద్ధి పనులను అధికారులతో కలిసి హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ గురువారం సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా మధుర నగర్ పార్క్ లో పచ్చదనం పెంపొందించడం కోసం గార్డెనింగ్, చెట్లపెంపకం, గురించి అధికారులకు తెలియజేశారు. అదేవిధంగా రామంతపూర్ ప్రధాన రహదారిలో రోడ్డు డివైడర్ మధ్యలో చెట్ల కుండీలు ఏర్పాటుచేయాలని ఎల్ బి నగర్ జోన్ యుబిడి డిప్యూటీ డైరక్టర్ చంద్రశేఖర్, యబిడి ఎఈ నర్సింహ్మారావు లకు తెలియజేశారు. అనంతరం కామాక్షిపురం, వెంకటరెడ్డి నగర్ లో డ్రైనేజీ సమస్య ఉందని తెలపడంతో హెచ్ఎండబ్లుఎస్ ఎఈ రవీందర్ కలిసి పనులను పరిశీలించి డ్రైనేజీ సమస్య తీర్చాలని వారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి, కల్మకల లింగం,అంజిరెడ్డి, మల్లేష్,స్థానికులు తదితరులు పాల్గొన్నారు

# సంద్రపల్లి వెంకటయ్య కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



హబ్సిగూడ, ఆగస్టు 1( వాస్తవ తెలంగాణ ): నోయాల్ ఫార్మా ఎండీ సంద్రపల్లి వెంకటయ్య పుట్టిన రోజు సందర్భంగా హబ్సీగూడ స్ట్రీట్ నంబర్ 8 లోని తన నివాసంలో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు నాగారం బాబు తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ లో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని మాజీ కౌన్సిలర్ కేశవరం ఆంజనేయులు ఆధ్వర్యంలో సంతకాల సేకరణ



మల్లాపూర్, ఆగస్టు 1( వాస్తవ తెలంగాణ ):మల్లాపూర్ లో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ మల్లాపూర్ మాజీ కౌన్సిలర్, చర్లపల్లి డివిజన్ బిజెపి ఇన్ చార్జ్ కేశవరం ఆంజనేయులు ఆధ్వర్యంలో మల్లాపూర్, హెచ్ బి కాలనీలలో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ చర్లపల్లి జంక్షన్ ఏర్పాటు అవుతున్న నేపథ్యంలో మల్లాపూర్ హెచ్. బి కాలనీ వాసులకు మల్లాపూర్ లో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేసే అనువుగా ఉంటుందని పేర్కొన్నారు. అలాగే రెండో విడతగా ఎంఎంటీఎస్– 2 మంజూరైన నేపథ్యంలో మల్లాపూర్, హెచ్ బి వాసులకి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈసీఐఎల్, ఎన్ ఎఫ్ సి 60 సంవత్సరాల క్రితమే ఏర్పాటయ్యాయని, మల్లాపూర్ ప్రాంతంలో నివసించే వివిధ పనులపై అనునిత్యం ప్రయాణం కొనసాగిస్తారని 70 సంవత్సరాల క్రితమే మల్లాపూర్ మీదుగా రైల్వే లైన్ వెళ్లినప్పటికిని రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయకపోవడం వల్ల



మల్లాపూర్ హెచ్ బి కాలనీ వాసులు రైల్వే ప్రయాణానికి దూరవ–ంవుతున్నారని పేర్కొన్నారు. మల్లాపూర్, హెచ్ బి కాలనీ తదితర ప్రాంతాల్లో సుమారు 120 కాలనీలు వెలిసి ఉన్నాయని వివరించారు. గతంలో కేంద్ర రైల్వే శాఖ మంత్రిగా ఉన్న బండారు దత్తాత్రేయకు మల్లాపూర్ లో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని వినతి పత్రం ఇచ్చినట్టు ఆంజనేయులు గుర్తు చేశారు. సంతకాల సేకరణ అనంతరం మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ కు అందజేసినట్లు వెల్లడించారు. మల్లాపూర్ లో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని పార్లమెంట్ లో ప్రస్తావని తీసుకురావాలని ఈటెల రాజేందర్ దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. ఈ ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ కాలనీ అధ్యక్షులు నరసింహ, ప్రధాన కార్యదర్శి డాక్టర్ కటార్ల శేఖర్ బాబు, బిజెపి నాయకులు సతీష్, కాలనీవాసులు రవికుమార్, శ్రీకాంత్ రెడ్డి శ్రీను మురళి భద్రయ్య తదితరులు

# మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కి బే షరతుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి:కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్







**-ఉప్పల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన బిఆర్ఎస్ నాయకులు**

**ఉప్పల్, ఆగస్టు 1 (వాస్తవ తెలంగాణ ):**టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు మాజీ మంత్రివర్యులు కేటీఆర్, ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ల ఆదేశాల మేరకు ఉప్పల్ నియోజకవర్గంలోని పిస్తా హౌస్ చౌరస్తాలో కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, మీర్పేట్ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉప్పల్ నియోజకవర్గంలోని టీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శివయాత్ర నిర్వహించి దిష్టిబొమ్మ దహన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు బన్నాల గీత, జేరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ నిన్న జరిగిన శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు బే షరతుగా ముఖ్యమంత్రి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి 1 కోటి 70 లక్షల మంది మహిళ ఓటర్ల ఓట్లు వేయించుకొని మహిళలకు అబద్ధపు పూరిత వాగ్దానాలు చేసి ఎన్నికల అనంతరం మహాలక్ష్మి ద్వారా రూ.2500 ప్రతి మహిళకు ఇస్తానన, కళ్యాణ లక్ష్మి ద్వారా ఒక లక్ష 116 రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తానని మహిళలను మోసం చేసిందే కాక తెలంగాణ రాష్ట్రానికి రెండు సార్లు మంత్రిగా పని చేసిన సబితా ఇంద్రారెడ్డి గారిపై అనుచిత వ్యాఖ్యలు చేసి అక్కల మాటలు వింటే జూబ్లీ బస్టాండ్ లో అదుక్కుతినాల్సి వస్తుందని మాట్లాడడం యావత్ మహిళాలోకాన్ని కించపరిచినట్లేనని అని పేర్కొన్నారు. యాత్ర నారియస్తు పూజ్యంతే రామయంతి తత్ర దేవత. ఎక్కడైతే మహిళలు పూజింపబడతారో అక్కడ దేవతలు నివసిస్తారని. ఎన్నో మాటలు మాట్లాడే రేవంత్ రెడ్డికి ఈ శ్లోకం ద్వారా జ్ఞానోదయం కలగాలని మహిళల పట్ల ఇకనైనా గౌరవంగా ఉండే విధంగా ఆ భగవంతుడు ముఖ్యమంత్రి కి సద్బుద్ధి ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉద్యమ నాయకులు పెద్ద ఎత్తున మహిళ నాయకురాలు నియోజకవర్గ వివిధ డివిజన్ల మహిళా అధ్యక్ష కార్యదర్శులు, కార్మిక , యువజన, విద్యార్థి సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సీఎం,డిప్యూటీ సీఎం ల దిష్టిబొమ్మ దహనం చేసిన బిఆర్ఎస్ నాయకులు





రామంతపూర్, ఆగస్టు 1 ( వాస్తవ తెలంగాణ ):రామాంతపూర్ డివిజన్ మెయిన్ రోడ్ హైద్రాబాద్ పబ్లిక్ స్కూల్ దగ్గర ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి ఆదేశాల మేరకు మాజీ కార్పొరేటర్ గంథం జోత్స్నా నాగేశ్వరావు ఆధ్వర్యంలో సీఎం,డిప్యూటీ సీఎం ల దిష్టిబొమ్మ దహనం చేసి శవయాత్ర నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ మహిళా నేతలపై ముఖ్యమంత్రి అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని పేర్కొన్నారు. నిండు శాసనసభలో సీఎం, డిప్యూటీ సీఎంలు మహిళల పట్ల అత్యంత అవమానకరంగా ప్రవర్తించారు. వారి ప్రవర్తన తెలంగాణ మహిళలందరికీ ఆశ్చర్యానికి గురిచేసిందని. వెంటనే సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి లకు సీఎం, డిప్యూటీ సీఎం లు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని తెలిపారు. సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి లు ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు కూడా ఎంతో హుందాగా, ప్రజలకు సేవ చేసే గుణం వారిదని అన్నారు. అలాంటి మహిళ నేతలను ఇంత చులకనగా మాట్లాడటం సిగ్గు చేటని కాంగ్రెస్ నాయకులు చేసిన ఈ వ్యాఖ్యలు వారిద్దరిపై మాత్రమే కాదు మొత్తం మహిళలపై వారికున్నా చులకన భావాన్ని తెలియజేస్తుందన్నారు . కచ్చితంగా మహిళలంతా



కాంగ్రెస్ నేతల వ్యవహార శైలిని గమనిస్తున్నారని వారికి సరైన సమ–యంలో బుద్ధి చెప్పటం ఖాయమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మధుసూధన్ రెడ్డి ,మీసాల సంపత్ రావు ,శంకర్ , కొప్పు నర్సింగ్ రావు ,తుట్ నరసింహ ,శ్రీకాంత్ గౌడ్ ,ప్రశాంత్ గౌడ్ ,ఆలే రమేష్ ,మద్దురి శ్రీనివాస్ ,మందపాటి శ్రీనివాస్ రెడ్డి ,సాలార్ ,చేగురి శ్రీను ,ఫయాజ్ ,టోనీ ,ప్రవీణ్ యాదవ్ ,మహిళా నాయకులు సంధ్య ,జానకి ,కుర్న లక్ష్మి ,లక్ష్మి ,తుములల లక్ష్మి , మంజుల,స్వప్నా ,భాగ్య ,సబితా తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి







నాచారం, ఆగస్టు 1( వాస్తవ తెలంగాణ ): నాచారం రామ్ రెడ్డి నగర్ లో 10 లక్షల రూపాయల వ్యయంతో కొత్తగా నిర్మించనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు గురువారం ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జన శేఖర్ తో కలిసి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తొందరలోనే రామ్ రెడ్డి నగర్ లో సిమెంట్ రోడ్లు కూడా వేయించి ఎలాంటి సమస్యలు లేకుండా చూస్తామని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ వేణుగోపాల్ బి ఆర్ ఎస్ గ్రేటర్ నాయకులు సాయి జన్ శేకర్, రమణారెడ్డి, భూపాల్ రెడ్డి, విఠల్ యాదవ్, టేకులపల్లి రామచందర్, దాసరి కర్ణ, గణేష్, చంద్రశేఖర్, కట్ట బుచ్చన్న గౌడ్, అనిల్ రామ్ రెడ్డి నగర్ కాలనీవాసులు రామ్ రెడ్డి, మధుకర్ రెడ్డి నరసింహ మధు–సూదన్ రెడ్డి అక్రమ్ ప్రకాష్ వహీద్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణ తీర్పుకు నిరసన తెలిపిన మాల మహానాడు నాయకులు

కూసుమంచి వాస్తవ తెలంగాణ:ఎస్సీ వర్గీకరణ తీర్పుకు వ్యతిరేకంగా కూసుమంచి మండల కేంద్రంలో మాల మహానాడు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం నందు భారీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు .ఈ కార్యక్రమములో మాల మహానాడు మండల నాయకులు కందుల వీరబాబు మాట్లాడుతూ క్రితంలో ఎస్సీ వర్గీకరణ చేసే హక్కు రాష్ట్రానికి లేదని ఇదే సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును మర్చిపోయి అదే సుప్రీంకోర్టు రాష్ట్రానికి వర్గీకరణ చేసే హక్కు కల్పించడం ఎంత వరకు సబబు అని కందుల వీరబాబు డిమాండ్ చేశారు. విడివిడి కులాల నీటిని కలిపి ఒకే గోడు కిందికి వచ్చి దానికి షెడ్యూల్ కులాలను పేరు పెట్టి విడివిడిగా ఉన్న షెడ్యూల్ తెగల ను కలిపి షెడ్యూల్ ట్రైబ్ గా పేరు పెట్టి భారత రాజ్యాంగంలో పొందు పరిచారు .అట్టి కులాలలో విడదీసే హక్కు ఈ రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందా ఎలాంటి కుల గనన జరగకుండా ఆర్డియన్స్ ద్వారా వర్గీకరణ చేసా–నన్నడం భారత రాజ్యాంగాన్ని వ్యతిరేకించడం కాదా అని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి కి గుర్తు చేశారు. మాల మహానాడు నాయకుడు దమల్ల పాపారావు మాట్లాడుతూ కేంద్రం ఎన్డీఏ గవర్నమెంట్ ప్రధాని ఒక కులానికి సపోర్ట్ చేయటం సరికా దని రెండు కులాలను కూడా సమదృష్టితో చూడాలని తెలియ జేశారు. బొల్లెద్దు వెంకన్న మాట్లాడుతూ సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వాలకు ఎస్సీ వర్గీకరణ




చేసుకోవచ్చు అనే అధికారాలు ఇవ్వటం సరైనది కాదని దీన్ని వెంటనే వాపస్ తీసుకోవాలని పేర్కొన్నారు . ముందుగా కుల గనన ను చేయకుండా సుప్రీంకోర్టును స్వాగతిస్తూ వర్గీకరణ చేస్తాను అనడం విడ్డూరంగా ఉందని అన్నారు. కందుల గోపి మాట్లాడుతూ రాష్ట్రంలో ఐక్యతగా ఉండబడి నటువంటి ఎస్సీ కులాలను విభజిస్తే ఈ రాష్ట్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు . ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు దామాల్ల చిన్న పాపారావు, శానం ముత్తేశం, పెరం మల్లయ్య, రాజు, కొండ రవి, దామల్ల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# బోరంచ గ్రామంలో ఆషాఢ మాస బోనాల ఉత్సవాల్లో ఖేడ్ ఎమ్మెల్యే సతీమణి పి అనుపమ సంజీవ్ రెడ్డి



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో ఆగస్టు 01 వాస్తవ తెలంగాణ న్యూస్

రిపోర్టర్:

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో బోరంచ గ్రామంలో పరిధిలో ఆషాఢమాసం సందర్భంగా గురువారం పురస్కరించుకుని శ్రీ నల్లపోచమ్మ అమ్మవారికి బోనాల పండుగ వైభవంగా గ్రామ పెద్దలు గ్రామస్తులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి సతీమణి పి అనుపమ సంజీవ్ రెడ్డి పాల్గొని శ్రీ నల్లపోచమ్మ అమ్మవారికి ఆషాఢ మాస బోనాల ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారికి బోనాన్ని ఎత్తుకొని అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదక్షణాలు చేయడం జరిగింది. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందుతూ తీర్థం ప్రసాదాలు అందుకున్నారు. ఈ ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి శివరుద్రప్ప ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్ స్వామి, సిద్దు స్వామి, నాగేష్ స్వామి, గ్రామ పెద్దలు గ్రామ–స్తులు యువత యువకులు, గ్రామ మహిళలు చిన్నారులు తదితరులు

# లోకకల్యాణార్థం కోసం.



వేద పండితుల పూజలు శుభసూచకం:మైనంపల్లి
లోక కళ్యాణార్థం కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు
మైనంపల్లి హన్మంతరావు

వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు:లోకకళ్యాణార్థం కోసం.. వేద పండితులు పూజలు నిర్వహించడం శుభసూచకం అని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హన్మంతరావు అన్నారు. గురువారం మెదక్ పట్టణంలోని నూతన కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగా ఉన్న బ్రాహ్మణ సంఘ భవన స్థలం వద్ద బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పవిత్ర ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని లోక కళ్యాణార్థం అమ్మవారి అనుగ్రహం కోరి మెదక్ పట్టణ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో అభిషేచనం మరియు శ్రీసూక్త లలిత సహస్ర నామ పారాయణం పూజా కార్యక్రమాని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హన్మంతరావు %-% వాణి లు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ అన్ని వర్గాల వారికి ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్, ఉప్పల రాజేష్, బొజ్జ పవన్, కౌన్సిలర్ నర్మద శ్రీదర్ యాదవ్, చంద్రభవన్ అశోక్, కౌన్సిలర్ శమి, శివదయాల్, మేడి మధుసూదన్, దుర్గ ప్రసాద్, లింగం, లక్కరు శ్రీనివాస్, పద్మారావు, ఆవుల రాజిరెడ్డి, శ్రీనివాస్ చౌదరి,మందుగుల గంగాధర్, అశోక్, లక్ష్మణ్, గూడూరి క్రిష్ణ, ముత్యంగౌడ్, బాని, నాగిరెడ్డి లతో పాటు పట్టణ బ్రాహ్మణ సంఘం పెద్దలు, వేద పండితులు భాష్యం మధుసూదన చార్య, వైద్య శ్రీనివాస్, రాజు, పండిత్ రావు కృష్ణమూర్తి లతోపాటు తదితరులు పాల్గొన్నారు. సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న మైనంపల్లి హనుమంతరావుమెదక్ జిల్లా స్పోర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారిగా విధులు నిర్వహించిన ఆర్. నాగరాజు ను స్పోర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో టిఎన్జిఓ భవనంలో గురువారం నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మైనంపల్లి హన్మంతరావు పాల్గొని శాలువాతో సత్కరించారు. ఎగ్జిపిషన్ కమ్ సేల్ ప్రారంభంమెదక్ పట్టణంలోని స్థానిక మాయా గార్డెన్స్ లో ది చెన్నై సిల్క్స్ ఎగ్జిబిషన్ కమ్ సేల్ షాపింగ్ కాంప్లెక్స్ ను గురువారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హన్మంతరావు ప్రారంభించారు.

# వెంకటాపురం మండల తాసిల్దార్ కి ఘన సన్మానం



సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించిశు భాకాంక్షలు తెలియజేసిన వాడ బలిజ నాయకులు

ములుగు జిల్లా వెంకటాపురం మండలం తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తాసిల్దార్ పి లక్ష్మీ రాజయ్య ని కలిసి తెలంగాణ రాష్ట్ర వాడ బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో తాసిల్దార్ కి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారుఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వాడ బలిజ సేవా సంఘం అధ్యక్షులు డర్ర దామోదర్,వాడ బలిజ రాష్ట్ర అధికార ప్రతినిధి తోట మల్లికార్జునరావు, ములుగు జిల్లా ఉపాధ్యక్షులు గగ్గురి రమేష్, ములుగు జిల్లా యూత్ అధికార ప్రతినిధి కొప్పుల మహేష్ , ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లె మల్లికార్జున్ ,వెంకటాపురం మండల అధ్యక్షులు బొల్లె సునీల్ వాజేడు మండల అధ్యక్షులు గార నాగార్జున్ , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వాదం సుధాకర్, కోశాధికారి బొల్లె సారయ్య, కార్యదర్శి ఎర్రావుల కన్నయ్య, డర్ర రాంప్రసాద్, గ్రామ కమిటీ అధ్యక్షులు బొల్లె వంశీ, మండల కార్యవర్గ సభ్యులు సనగొండ పోతురాజు, బోగట నరసింహారావు, పురుషోత్తం, కిషోర్, బన్నీ, సింటు, కిషోర్, ప్రవీణ్, సందీప్, సురేష్, మల్లికార్జున్, శ్రీను, రాజు, నరసింహారావు, నాగ సమ్మయ్య, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యుత్ అందించడానికి సబ్ స్టేషన్ ఏర్పాటు

వాస్తవ తెలంగాణ ములుగు ప్రతినిధి శ్యామ్: ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని రైతులకు,వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ను అందించడానికి నూతనంగా సబ్ స్టేషన్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి అన్నారు గురువారం మండలంలోని శివాపురం గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ 33కెవి ఏర్పాటు చేసేందుకు అధికారులతో కలిసి పరిశీలించారు. గతంలో చిన్నబోయినపల్లి వద్ద విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరైనప్పటికీ అటవీశాఖ అధికారులు అక్కడ అడ్డు చెప్పడంతో ఆ సబ్ స్టేషన్ ను శివాపురంలో నిర్మించడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు ఎందుకోసం సబ్ స్టేషన్ కావాల్సిన స్థల సేకరణ అనువైన స్థలాన్ని పరిశీలించడం



జరిగిందన్నారు. సబ్ స్టేషన్ నిర్మాణం కోసం స్థానిక రైతులు ప్రజలు సహకరించాలి. ఈ కార్యక్రమంలో సీజీఎం కిషన్,ఎస్సీ మల్సూర్,డిఈ నాగేశ్వరరావు,ఏడిఈ సుధాకర్,ఏఈ అశోక్,లైన్ ఇన్స్పెక్టర్ కొండా సమ్మయ్య,సబ్ ఇంజనీర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే జిఎంఆర్, కుటుంబ సభ్యులు



హైదరాబాద్,వాస్తవ తెలంగాణ న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారిని పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు బుధవారం సాయంత్రం హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పటాన్చెరు నియోజకవర్గానికి పెద్ద గత ప్రభుత్వ హయాంలో మంజూరైన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన నిధులను వెంటనే విడుదల చేయాలని, రిజిస్ట్రేషన్ కార్యాలయం, ఆర్డీవో కార్యాలయం, పాలిటెక్నిక్ కళాశాలకు సంబంధించిన జీవోలను అమలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇందుకు సీఎం సానుకూలంగా స్పందించారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డితో పాటు ఆయన సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి కుమారులు గూడెం సందీప్ రెడ్డి, గూడెం సంతోష్ రెడ్డిలు సైతం సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి దీపదాస్ మున్షీ, మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డిలు పాల్గొన్నారు.

# బావితలో ఘనంగా బోనాలు సంబరాలు సంబరాలు




సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ఆగస్టు 2:సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో బాధిత జూనియర్ కళాశాలలో భవిత విద్యార్థులు అధ్యాపక బృందంలోని కలిసి ఆషాడ మాస లోనల ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సదాశివపేట మున్సిపల్ చైర్మన్ అపర్ణ శివరాజ్ పటేల్ వైస్ చైర్మన్ చింతల గోపాల్ 22వ వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్ బి ఆర్ఎస్ నాయకులు చింతల్ సాయినాథ్ పిఎంకె ఫౌండేషన్ చైర్మన్ పట్నం రవితేజ కళాశాల ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ బాలరాజ్ డైరెక్టర్ మధుకర్ రెడ్డి రాజు అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలోని విద్యార్థుల నృత్య ప్రదర్శనలు విక్షకులను విషయంగా తికట్టుకున్నాయి వ్యక్తుల మాట్లాడుతూ తెలంగాణ సాంప్రదాయ పండగలను నిర్వహిస్తున్న కళాశాల యాజమాన్యానికి అభినందించారు అనంతరం భావిత విద్యార్థుల పురవీధులగు%శీ%క బోనాలు ఊరేగింపు అంగరంగ వైభవంగా పోతురాజుల నృత్యసప్రదర్శనలతో తీసుకెళ్లి దుర్గ మాత భవానికి బోనాలు సమర్పించారు

# సీజనల్ వ్యాధులను నియంత్రణకు పటిష్టంగా పారిశుధ్య నిర్వహణ చేయాలి



- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.
-విషజ్వరాలు,డెంగ్యూ వ్యాధి నియంత్రణకు జాగ్రత్తలు పాటించాలి.
-పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.
-గ్రామాలలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలి.
-ప్రతి మంగళ,శుక్ర వారాల్లో డ్రై డే నిర్వహించాలి.
-ప్రతి ఇంటికి సురక్షిత త్రాగు నీటి సరఫరా పై చర్యలు.

వాస్తవ తెలంగాణ ములుగు ప్రతినిధి శ్యామ్:సీజనల్ వ్యాధులను నియంత్రణకు పటిష్టంగా పారిశుధ్య నిర్వహణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు గురువారం మంగపేట రైతు వేదికలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి తొ కలసి మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని, రెగ్యులర్ గా ఫాగ్గింగ్ చేయాలని తెలిపారు మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ప్రజలు ఆరోగ్యవంతంగా ఉంటారని అన్నారు సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. ప్రజలు త్రాగునీటిని వేడి చేసి చల్లార్చి త్రాగాలని కలెక్టర్ కోరారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వైద్యశాఖ ఆధ్వర్యంలో అవసరమైన చోట మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి ఫీవర్ సర్వే నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉంటూ అవసరమైన పనులు చేపట్టాలని, విధులలో ఎక్కడ డార్క్ స్పాట్ ఉండకుండా అవసరమైన లైటింగ్ ఏర్పాటు చేయాలని, గ్రామాలలో ప్రతి ఇంటికి సురక్షిత త్రాగు నీటిని సరఫరా చేయాలని కలెక్టర్ సూచించారు ప్రతి రోజూ కార్యదర్శులు క్షేత్రసా-థయిలో పర్యటిస్తూ పారిశుధ్య నిర్వహణను పర్యవేక్షించాలని, వర్షాకాలం నేపథ్యంలో మరింత అప్రమత్తంగా ఉండాలని, నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని ప్రతిరోజు గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి తడి చెత్త పొడి చెత్త సేకరించి సెగ్రిగేషన్ షెడ్డుకు తరలించి కంపోస్ట్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి సబ్ సెంటర్ పరిధిలో ఆశా కార్యకర్తల ద్వారా గర్భిణీ స్త్రీలను గుర్తించి 100%ఏఎన్సీ రిజిస్ట్రేషన్ చేయాలని,గర్భిణీ స్త్రీలకు అవసరమైన టీకాలు సకాలంలో అందించాలని అన్నారు. గర్భిణి మహిళల్లో పౌష్టికాహార లోపంతొ బాధపడకుండా చూడాలని,బిడ్డ ఎదుగుదలను రెగ్యులర్ చెకప్ ద్వారా ఎప్పటికప్పుడు పరిశీలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యులు సకాలంలో విధులకు హాజరు కావాలని అన్నారు. అంతకముందు తహసిల్దార్ కార్యాలయంలో కమలాపూర్ లో బిల్ట్ ఫ్యాక్టరీ పరిశ్రమ ఏర్పాటు కై కమలాపూర్ గ్రామస్తులు,ప్రజాప్రతినిదులతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి తొ కలసి మాట్లాడారు అనంతరం గురువారం కమలాపూర్ బిల్ట్ ఫ్యాక్టరీ పరిశ్రమ,గోదావరీ ఇంటెక్ వెల్ ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి తొ కలసి పరిశీలించారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఎస్సీ కార్పొరేషన్ ఈ డి తుల రవి, డి ఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, తహసిల్దార్ వీరాస్వామి, ఎంపిడిఓ శ్రీకాంత్,మండల అధికారులు,కార్యదర్శులు,బిల్ట్ ఫ్యాక్టరీ ప్రతినిధి ప్రసాద్ నాయర్, సర్వేయర్లు,ఆశా వర్కర్లు,ఏఎన్ఎంలు,తదితరులు పాల్గొన్నారు.

# 20 కిలోమీటర్ల లోపు ఉన్నవారికి ఉచిత ప్రయాణ అనుమతికి వినతి

గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్: టోల్ ప్లాజా 20 కిలోమీటర్ల లోపు ఉన్న వారికి ఉచిత ప్రయాణానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ బిజెపి ఆధ్వర్యంలో టోల్ ప్లాజా వద్ద గురువారం పత్రం సమర్పించారు. జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ 20 కిలోమీటర్ల లోపు ఉన్న జిన్నారం గుమ్మడిదల మండలాల ఫోర్ వీలర్ వాహనాలకు ఉచిత పత్రియాణానికి అనుమతి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.




# నీరుడి సంఘం ఆధ్వర్యంలో బోనాల పండుగ

వాస్తవ తెలంగాణ న్యూస్ రవికుమార్ రిపోర్టర్: పుల్కల్ మండలంలోని ఇసోజి పేట గ్రామంలో నిరుడి సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా బోనాల పండుగను నిర్వహించారు తమ తమ ఇంటి నుంచి పోచమ్మ దేవాలయం వరకు మహిళలు తలపై బోనాలను ధరించి ఊరేగింపుగా తరలివచ్చారు మధ్యలో పోతురాజుల విన్యాసాలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి నీరుడి కులస్తులు నృత్యాలు చేస్తూ ముందుకు సాగారు ప్రతి సంవత్సరం చేస్తున్నటువంటి ఈ బోనాల ఊరేగింపును ఈ సంవత్సరం కూడా ఆనందోత్సవాలతో చేసుకున్నామని నీరుడు సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ తెలిపారు నీరుడి కులస్తులు ఒక్కరోజు అందరూ కలిసి చేసుకుంటారని బోనాలను అదే ఆనవాయితీగా ప్రతి సంవత్సరం గ్రామంలో ఉన్నటువంటి పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను చేశారు అనంతరం అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు సకాలంలో వర్షాలు పడేలా చూడాలని సింగూరు ప్రా-



జెక్టు నిండి సాగుకు నీరు అందేలా చూడాలని పోచమ్మ తల్లిని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో నేరేడు కులస్తులందరూ తదితరులు పాల్గొన్నారు

# మిషన్ భగీరథ పూర్తి అయ్యేది ఎప్పుడు?

**రోడ్లు తవ్వేసి చోద్యం చూస్తున్న పాలక వర్గం**
**త్వరగా పూర్తి చెయ్యకపోతే నిరాహారదీక్ష చేస్తా:కౌన్సిలర్ వారాల గోపాలమ్మ వెంకటయ్య**



జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: బొల్లారం లో సంవత్సరాలు గడుస్తున్న మిషన్ భగీరథ పూర్తి అయ్యేది ఎప్పుడు అని, త్వరగా పూర్తి చేయకుంటే నిరాహారదీక్ష చేస్తానని బొల్లారం మున్సిపల్ రెండో వార్డు కౌన్సిలర్ వారాల గోపాలమ్మ వెంకటయ్య డిమాండ్ చేశారు. గురువారం ఆమె మాట్లాడుతూ రోడ్లన్నీ ధ్వంసం చేసి ప్రజలు నరకయాతన అనుభవిస్తుంటే పాలకవర్గం తమకేమీ పట్టనట్లు గా వ్యవహరిస్తున్నారని మిషన్ భగీరథ పేరుతో కాలయాపన చేస్తూ ఇంటింటికి మంచి నీళ్లు ఇవ్వాల్సిన పాలకవర్గం అవేమీ పట్టించుకోకుండా సంవత్సరాలు తరబడి మిషన్ భగీరథ పేరుతో సాగదీస్తూ వస్తోందని దీంతో రోడ్లు అన్ని ధ్వంసమై స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ కాంట్రాక్టర్లు ఇంత కాలయాపన చేయడంలో ఆంతర్యం ఏమిటని ఆమె ప్రశ్నించారు. ఇప్పటికైనా పాలకవర్గం ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మిషన్ భగీరథ్ పూర్తి చేసి రోడ్లు నిర్మించాలని అమె కోరారు. లేని పక్షంలో నిరాహారదీక్ష చేస్తానని ఆమె హెచ్చరించారు.

# సంగారెడ్డి లో బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :మహిళా ఎమ్మెల్యేలపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా సంగారెడ్డి లోని కొత్త బస్టాండ్ ముందు టిఆర్ఎస్ పార్టీ సాధనలో గురువారం నిరసన తెలిపారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దాహనం చేసి ఆయనకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మహిళలను రక్షించవలసిన సియమే మహిళలపై దుర్భాషలాడుతూ అసెంబ్లీ భవనం సాక్షిగా మహిళలను కించపరిచే విధంగా మాట్లాడడం చాలా విడ్డూరంగా ఉందని విజయలక్ష్మి తెలిపారు. మహిళల ప్రభుత్వమని మహిళకు ఉచిత ప్రయాణం అని పెట్టి మహిళలపై దుష్ప్రచారం ఆడడం సీఎంకు తగిన హొదా కాదని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి, శ్రావణ్ రెడ్డి, మేకం విట్టల్ గోవర్ధన్ రెడ్డి రుక్మొద్దీన్ అజీమ్ చింటూ



సందీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీం తీర్పు తో అంబరాన్ని అంటిన మాదిగల, ప్రజా స్వామిక వాదుల సంబరాలు

- సుప్రీంకోర్టు తీర్పు న్యాయాన్ని నిలబెట్టింది
- సామజిక న్యాయం వైపు నిలబడింది
- ఇది రాజ్యాంగ స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనం



- ముప్పై ఏళ్ళు ఉద్యమాన్ని నిలబెట్టిన ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ సంకల్పానికి ఇది నిదర్శనం..
- 30 యేండ్లకు నెరవేరిన మాదిగల న్యాయం పోరాటం
- నల్ల చంద్ర స్వామి మాదిగ
- ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు, యం యస్ పీ జిల్లా అధ్యక్షులు

యాదాద్రి భువనగిరి జిల్లా, ఆగస్ట్ 1:
ఈ రోజు యస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు అనుకూల తీర్పు ఇవ్వడంతో యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ (యం ) మండల కేంద్రం లోని భువనగిరి - మోత్కూర్ రహదారి వద్ద ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు - యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చి,స్వీట్లు పంచి సంబరాలు చేసుకోవడం జరిగింది.
ఈ సందర్భంగా నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ
అన్యాయం మీద - న్యాయం...
అధర్మం మీద - ధర్మం...
అసత్యం మీద - సత్యం...
ఓటమి మీద - విజయం...
గెలిచింది..అని
ఉమ్మడి రిజర్వేషన్ల వల్ల మాదిగలు, ఉపకులాలకు విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయరంగాల్లో నష్టం జరుగుతుందని యస్సీ లను ఏ, బీ, సీ, డీ లుగా వర్గీకరించడం ద్వారా అన్నీ ఉపకులాలకు అన్నిరంగాల్లో న్యాయం జరుగుతుందని మంద కృష్ణ మాదిగ ఎమ్మార్పియస్ ను 1994 లో ఏర్పాటుచేసి ముప్పై ఏళ్లుగా సబ్బండ వర్గాల సహకారం తో అలుపెరుగని పోరాటం చేశారని ఈ పోరాటంలో ఎందరో మాదిగ బిడ్డలు ప్రాణాలు కోల్పోవడం జరిగింది, గత ప్రభుత్వాలు సహకరించక పోవడం వాళ్ళ ఈ పోరాటానికి 30 ఏళ్ళు పట్టిందని ఈ రోజు సుప్రీం కోర్టు %బాజ% వర్గీకరణ న్యాయమైనది అని గుర్తించి ఏడుగురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం తీర్పు ఇవ్వడం జరిగింది. సుప్రీంకోర్టు తీర్పు న్యాయాన్ని నిలబెట్టిందని సామజిక న్యాయం వైపు నిలబడిందని
ఇది రాజ్యాంగ స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనమని ముప్పై ఏళ్ళు ఉద్యమాన్ని నిలబెట్టిన ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ సంకల్పానికి ఇది నిదర్శనం అని యస్సీ వర్గీకరణ కు కేంద్ర ప్రభుత్వం నుండి సుప్రీం కోర్టు ధర్మాసనానికి అనుకూలంగా నివేదిక ఇవ్వడంలో ప్రధాన భూమిక పోషించిన భారత ప్రధాని నరేంద్ర మోడీ, హెూమ్ మంత్రి అమిత్ షా లకు,మాజీ ఉప రాష్ట్ర పతి వెంకయ్య నాయుడు, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్ లకు,ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు కు, వర్గీకరణ అమలు తక్షణమే చేస్తామని అసెంబ్లీ లో ప్రకటించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలకు ఈ తీర్పు ద్వారా దీనికి సహకరించిన సబ్బండ వర్గాల ప్రజలకు ప్రజాస్వామిక వాదులకు ప్రతీ ఒక్కరికి పేరు, పేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ఈ సంబరాల కార్యక్రమంలో మాతృ సేవ సంస్థ అధ్యక్షులు కందారపు శ్రీశైల మల్లన్న కురుమ, ఎమ్మార్పియస్, యం యస్ పీ నాయకులు గట్టు రాములు మాదిగ, మందుల లింగ స్వామి మాదిగ, యం యస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల బాలరాజు మాదిగ, జూబ్లీహిల్స్ మహేష్ మాదిగ, సీనియర్ నాయకులు మందుల ఈసాక్ మాదిగ, సుంచు శ్రీనివాస్ మాదిగ, గట్టు జ్ఞానేశ్వర్ మాదిగ, గట్టు శ్రీరాములు మాదిగ, గంధమల్ల రమేష్ మాదిగ, యం. ఈ. ఎఫ్ నాయకులు ఆడెపు భిక్షపతి మాదిగ యూత్ నాయకులు గట్టు విజయ్ మాదిగ, బొడ్డు ప్రభాకర్ మాదిగ, సూరారం నవీన్ మాదిగ,గట్టు అజయ్ మాదిగ,దుప్పెల్లి రాకేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం



**ప్రస్తుతం కొనసాగుతున్న ఉద్యోగ నియామక పరీక్షల్లో ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్లు అమలు చేయాలి**
**ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా నాయకులు బాలసాయ హరిప్రసాద్**

తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్ ల వర్గీకరణపై సుప్రీంకోర్టు తీరును ఎమ్మార్పీఎస్ టిఎస్ జిల్లా నాయకులు బాలసాయి హరిప్రసాద్ స్వాగతిస్తున్నామన్నారు. సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణ అంశంపై జరిగిన చర్చలో మాదిగలకు అనుకూలమైన తీర్పును ఇచ్చిన న్యాయమూర్తులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతున్నాను. సుప్రీంకోర్టు వర్గీకరణ అంశంపై నియమించిన 7 జడ్జిలలో, 6 మంది జడ్జీలు ఎస్సీ వర్గీకరణకు మద్దతిచ్చారు.ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, బిజెపి,కాంగ్రెస్, బిఆర్ఎస్,సీపీఎం,సిపిఐ ఇతర రాజకీయ పార్టీలకు నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను.ధర్మాసనానికి కృతజ్ఞతలు తెలుపుతూ,ఆర్డినెన్స్ తెచ్చైనా ముందుగా తెలంగాణలోనే వర్గీకరణ అమలుచేస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం సంతోషకరమన్నారు.విద్య,ఉద్యోగ, ఇతర రంగాల్లో మాదిగ,మాదిగ ఉపకులాలకు ప్రయోజనం చేకూరేలా ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లను వర్గీకరించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందంటూ అత్యున్నత న్యాయస్థానం తీర్పునిచ్చింది.సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా ఏ,బి,సి,డి వర్గీకరణ అమలుపై అన్ని రాష్ట్రాల కంటే ముందుగా తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాము.ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతోన్న ఉద్యోగ నియామకాల ప్రక్రియలో కూడా మాదిగ,మాదిగ ఉప కులాలకు రిజర్వేషన్లు అమలు చేసేందుకు చర్యలు చేపడుతామని, అవసరమైతే ఆర్డినెన్స్ తీసుకొచ్చి రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు.ప్రజాప్రభుత్వం ఏర్పడిన వెంటనే రిజర్వేషన్ల వర్గీకరణ అంశంపై 2023 డిసెంబర్ 23న ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ,మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ,అడ్వొకేట్ జనరల్ ఢిల్లీకి వెళ్లి సుప్రీంకోర్టులో కేసు విజయవంతం కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాము. గత 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమం చేశామన్నారు.ఎస్సీ వర్గీకరణ కోసం న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద పార్లమెంట్ లో, సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణ బిల్ ఆమోదం పొందాలని 3 సార్లు దీక్ష చేశారన్నారు.న్యూఢిల్లీలో పోలీసులు దీక్షలు భగ్నం చేసే ప్రయత్నాలు చేసినా,బెదరకుండా, భయపడకుండా జంతర్ మంతర్ లోనే దీక్షలు చేశామన్నారు.ఎమ్మార్పీఎస్ కార్యకర్తల కృషి ఫలితమే ఈరోజు సుప్రీంకోర్టు తీర్పు అని,ఎస్సీ వర్గీకరణ వల్ల ఉద్యోగ నియామకాల్లో మాదిగలకు,మాదిగ ఉప కులాలకు న్యాయం జరగబోతుందని సంతోషం వ్యక్తం చేశారు.

# యువ నాయకుడు ఆర్థిక సహాయం

చేగుంట,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి సోమ ప్రవీణ్: రాంపూర్ గ్రామంలో ,ఇటీవల హఠాత్తుగ చెంది సురేష్,మరణించిన విషయం తెలుసుకొని ,దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు, యువ నాయకుడు ,సంద్రుగు శ్రీకాంత్ 5000 రూపాయలు, ఆర్థిక సహాయం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు, ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ,వడ్ల నవీన్ కుమార్, రాంపూర్ మాజీ సర్పంచ్ కశబోయిన భాస్కర్, జనరల్ సెక్రెటరీ మహేష్, దుబ్బాక నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, సాయి కుమార్ గౌడ్, కన్యారం కౌంశెట్టి సతీష్ కుమార్ ,సోషల్ మీడియా మోహన్ నాయక్, యువజన అధ్యక్షులు



మద్దూరి రాజు ,గ్రామ అధ్యక్షులు అశోక్, ఉపాధ్యక్షులు సిద్ధి రాములు, సీనియర్ నాయకులు శ్రీనివాస్, సోమ్ల తండ రాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్జిటి ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలి

శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్: రంగారెడ్డి జిల్లా పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు గోవర్ధన్ యాదవ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సామల మహేందర్ రెడ్డి సభ్యత్వ నమోదు లో భాగంగా ఈరోజు శంకర్పల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన రంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు గోవర్ధన్ యాదవ్ ప్రధాన కార్యదర్శి సామల మహేందర్ రెడ్డి. ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ త్వరలో ఏకీకృత సర్వీసులు సాధిస్తామని ఉపాధ్యాయులకు ఎంఈఓ లు, జేఎల్,డైట్ లెక్చరర్ గా ప్రమోషన్లను ఇప్పిస్తాం. పెండింగ్ లో ఉన్నటువంటి 5 డిఏలను,50% ఫిట్మెంట్ ఇప్పిస్తామని. ఇటీవల జరిగిన పదోన్నతులలో మిగిలిపోయినటువంటి లెఫ్ట్ ఓవర్ వేకెన్సీలలో, అర్హత గల ఉపాధ్యాయులచే భర్తీ చేయించామని జీవో 11,12 లను సవరించి ఎస్ జి టి ఉపాధ్యాయులకు తక్షణమే 5500 ల పీఎస్ హెచ్ఎం పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం చేత క్రియేట్ చేపించి




ప్రమోషన్లు ఇప్పిస్తా ము అని తెలిపారు. త్వరలో జిపిఎఫ్ సమస్యలను పరిష్కరిస్తామని, రిలీవ్ కానీ ఎస్ జి టి ఉపాధ్యాయులను రిలీవ్ చేసే విధంగా సంఘం ప్రయత్నం చేస్తుందని, నూతన పెన్షన్ రద్దుచేసి పాత పెన్షన్ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శంకర్పల్లి మండల్ శాఖ అధ్యక్షులు రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి రాములు, గౌరవ అధ్యక్షులు బాలరాజు, రాష్ట్ర బాధ్యులు మాణిక్యం, ఆనందం, రాష్ట్ర కార్యదర్శి రాములు, జిల్లా బాధ్యులు వెంకట రెడ్డి, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బోనాలు పండుగ జాతర మహోత్సవం లో నరేన్ దేశ్ పాండే



సదాశివపేట,వాస్తవ తెలంగాణ న్యూస్ : సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం సూరారం గ్రామం లో నిర్వహించిన బోనాలు పండుగ జాతర మహోత్సవం లో పాలుగొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు కోరిక మేరకు ఆలయ అభివృద్ధి కొరకు విరాళం అందజేసిన నరేన్ దేశ్ పాండే బిజెపి నాయకులు కార్యకర్తలు మహిళలు గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# శంకర్‌పల్లిలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

బిఆర్ఎస్ నాయకుల అరెస్ట్.. పోలీస్ స్టేషన్ కు తరలింపు
శంకర్‌పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్: అసెంబ్లీలో మాజీ మంత్రి,



మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను శంకర్‌పల్లి మండల, మున్సిపల్ బిఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. గురువారం శంకర్‌పల్లి ప్రధాన చౌరస్తాలో సీఎం దిష్టిబొమ్మను నాయకులు, కార్యకర్తలు దహనం చేశారు. పోలీసులు వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. వారు మాట్లాడుతూ బడ్జెట్ మీద లేవనెత్తిన ప్రశ్నలకు జవాబు చెప్పాల్సిన సీఎం వ్యక్తిగత దూషణ ఆరోపణలు సరికావన్నారు. కాంగ్రెస్ పార్టీకి సబితారెడ్డి అన్యాయం చేసిందని సిఎం రేవంత్ రెడ్డి అనడం ఎంత వరకు సమంజసమన్నారు. రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలోకి తీసుకువచ్చి వర్కింగ్ ప్రెసిడెంట్ ను చేసింది సబితారెడ్డి కుటుంబమని మర్చిపోయావా అని నిలదీశారు. రేవంత్ రెడ్డి తన మూలాలను మరిచిపోయి మాట్లాడుతున్నారని, కాంగ్రెస్ పార్టీలోకి రేవంత్ రెడ్డి తీసుకోవద్దని సీనియర్ నాయకులు వ్యతిరేకిస్తున్నప్పటికి సబితారెడ్డి మాత్రమే నీకు అండగా ఉన్న సంగతి మర్చిపోయావన్నారు. జిల్లాలో 25 ఏళ్ళుగా ఐదు సార్లు ఏమ్మెల్యేగా మూడు సార్లు
మంత్రిగా ఓటమెరుగని నాయకురాలుగా ఏదిగిన సబితారెడ్డిని విమర్శించడం సరికాదన్నారు. రేవంత్ రెడ్డికి సిఎం పదవి రాగానే కళ్లు నెత్తికి ఎక్కాయన్నారు. సమస్యలపై నిలదీసిన నాయకురాలుపై అరోపణలు చేయడం మంచిది కాదన్నారు. తక్షణమే ప్రజల సాక్షిగా సబితా రెడ్డికి క్షమాపణలు చెప్పాలన్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి, గండిచర్ల గోవర్ధన్ రెడ్డి, పార్సి బాలకృష్ణ, పాపారావు, ఇంద్రసేనారెడ్డి, మాణిక్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఏజాస్, శ్రీనివాస్ అశోక్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, విక్రాంత్ సింగ్ పాల్గొన్నారు



# పచ్చని చెట్టు ప్రగతికి మెట్టు ప్రతి ఒక్కరు చెట్టు నాటాలి

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ఆగస్టు 2: సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో పదో వార్డ్ కౌన్సిలర్ తాను తిని లలిత శ్రీశైలం ఆధ్వర్యం లో ఇంటింటికి చెట్ల మొక్కలను పంపిణీ చేశారు వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి ముందు చెట్లను నాటడం వల్ల పొల్యూషన్ నుంచి మన ఆరోగ్యాన్ని కాపాడు కోవచ్చన్నారు పచ్చని చెట్టు ప్రగతికినట్టు అన్నట్లుగా కాలుష్యం నియంత్రణ నుంచి మనల్ని మనం కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరూ ఇంటి ముందు మొక్కలను నాటాలు ఈ కార్యక్రమంలో మహిళలు నాయకులు పాల్గొన్నారు

# అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు

ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు
రామాయంపేట మున్సిపాలిటీలో అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు విస్తృత పర్యటన
వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు
మెదక్ జిల్లా రామంపేట్ మండలంలో జిల్లా పరిషత్ బాలుర వసతిగృహా మరమ్మత్తులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రతి విద్యార్థి సమగ్రాభివృద్ధికి అధికారులు పట్టిష్ట చర్యలు తీసుకోవాలని గురువారం అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు అన్నారు. వసతి గృహంలోని తరగతి గదులు, వంట గది, భోజన శాల, డార్మెంటరీ లను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రామాయంపేట జిల్లా పరిషత్ బాలుర వసతి గృహాన్ని, ఇతర ప్రభుత్వ భవనాలను సందర్శించడం జరిగిందని శిథిలావస్థలో ఉన్న భవనానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు భాగంగా సంబంధిత ఇంజనీర్ల ద్వారా ప్రతిపాదనలు సిద్ధం చేసి మరమ్మత్తులు చేయించి ఉపయోగం లోకి తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకున్నాయని



విద్యార్థినీ,విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్యను అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పాఠశాలలోని తరగతి గదిలో విద్యార్థుల విద్యా ప్రమాణాలను అదనపు కలెక్టర్ పరీక్షించారు. ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని అదరపు కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ ,రామాయంపేట తాసిల్దార్ రజని, సంబంధిత మండల విద్యాశాఖ అధికారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీ చాటుకున్న మున్సిపల్ కార్మికుడు



దొరికిన మొబైల్ ఫోన్ ను తిరిగి ఇచ్చి బిక్షపతి

వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు :మెదక్ పట్టణం ఆజంపురాలోని గీతా కళాశాల వద్ద వన్ ప్లస్ ఫోన్ ఫోన్ మున్సిపల్ కార్యాలయంలో శానిటేషన్ కార్మికుడు భిక్షపతికి దొరకడం జరిగింది. దొరికిన ఫోను ను జవాన్ కిషన్ సహాయంతో మెదక్ ఉర్దూ స్టాఫ్ రిపోర్టర్ మహ్మద్ యూసుఫ్ అలీ కి అందజేయడం జరిగింది. యూసుఫ్ అలీ విచారించగా ఫోన్ పట్టణంలోని స్థానిక కోర్టులో బెంచ్ క్లర్క్ గా విధులు నిర్వహిస్తున్న కవిత అని తెలియడంతో ఆమెకు ఆజంపురకు పిలిపించి మొబైల్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శానిటేషన్ కార్మికుడు బిక్షపతి కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇంత ఖరీదైన మొబైల్ తిరిగి ఇవ్వడం పట్ల అతని నిజాయితీకి నిదర్శనమని ఆమె తెలిపారు. మొబైల్ తనకు ఇప్పించిన జర్నలిస్ట్ యూసుఫ్ అలీ కి, జవాన్ కిషన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కాలుష్యం వెదజల్లుతూ పంటలను నాశనం చేస్తున్న ఎవరెస్ట్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి.



ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పిసిబి కార్యాలయం ముందు ధర్నా.
పిసిబి కార్యాలయంలో ఈఈ కాలి కుర్చీకి వినతి పత్రం
సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ఆగస్టు 2 : సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండల ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కెమికల్ వర్ధ జలాలను కాలుల ద్వారా బయటికి వెదజల్లి పంటలను నాశనం చేస్తూ ప్రజల ప్రాణహాని కి గురి చేస్తున్న ఎవరెస్ట్ ఆర్గానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని పిసిబి సంగారెడ్డి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి పిసిబి ఈ ఈ కాలి కుర్చీకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నర్సిములు, డివైఎఫ్ జిల్లా కార్యదర్శి అనిల్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పి.అశోక్, వృత్తి సంఘాల జిల్లా నాయకులు ఎస్ రమేష్ గౌడ్ లు మాట్లాడుతూ. సదాశివపేట మండలం ఆరూర్ గ్రామ పరిధిలోగల ఎవరెస్ట్ ఆర్గానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వెదజల్లే కాలుష్య జలాల వల్ల పెద్ద గోపులారం,ఆరుర్, కోనాపూర్,నాగులపల్లి, ఆత్మకూర్ కాలువల గుండా మంజీరా లో కాలుష్య జలాలు కలుస్తున్నయని, వీటి వలన ప్రజలకు,జంతువులకు నీటిలో ఉండే చేపలకు ప్రమాదకరంగా ఉందని అన్నారు. పెద్ద గోపులారం గ్రామం సంబంధించిన లక్ష్మీనారాయణ చెరువు ఎవరెస్టు కంపెనీ కింది భాగాన ఉందని,చెరువు కట్ట ధ్వంసం కావడంతో విష జలాలు వర్షాలు కురిసే సమయంలో కంపనీ వెనక భాగము నుండి చెరువులోకి వదలడంతో చెరువు నుండి కింది గ్రామాలకు ప్రవహిస్తుందని పరిశ్రమ యాజమాన్యంపై ప్రభుత్వం, పిసిబి అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గత రెండు సంవత్సరాల క్రితం పెద్ద ఎత్తున వర్షాలు కురవడంతో కెమికల్ జలాలు వదిలినప్పుడు ఆత్మకూర్ పెద్దవాగులో చేపలు చనిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.పెద్ద గోపులారం గ్రామంలో తాగడానికి ఉపయోగించే బోర్లు కూడా ఈ నీటి వల్ల కలుషితం అవడంతో గ్రామస్తులు మినరల్ వాటర్ కొనుక్కోవలసినటువంటి పరిస్థితి ఏర్పడిందని అన్నారు.అనేక సందర్భాలలో రైతులు గ్రామ ప్రజలు అధికారులకు విన్నవించిన అధికారులు వచ్చి చూసి వెళ్తున్నారే తప్ప మా సమస్య పరిష్కారం కావడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారని అన్నారు.ప్రజా సంఘాల నాయకులు ప్రత్యక్షంగా ఎవరెస్ట్ పరిశ్రమ వెదజల్లే కాలుష్య జలాలు వచ్చే పరిసరాలను పర్యటించడం జరిగిందని వెంటనే సంబంధిత అధికారులు పరిశ్రమ యాజమాన్యంపై చర్యలు తీసుకొవాలని అన్నారు. పరిశ్రమ జనరల్ మేనేజర్ పిసిబి అధికారులు, మంత్రులు మా వెనకాల ఉన్నారని ఎవరు ఏం చేయలేరని మాట్లాడుతున్నారంటే పిసిబి అధికారులు,మంత్రులు వారి కొమ్ముగాస్తున్నట్టు అర్థమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పి సి బి ఈఈ గారు ఫోన్లో మాట్లాడి రెండు రోజుల్లో పరిశ్రమ కాలుష్య జలాలపై ప్రజాసంఘాలను కలుపుకొని పర్యటన నిర్వహించి పరిశ్రమపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని అన్నారు.
పరిశ్రమ కింద ఉన్నటువంటి రైతాంగాన్ని,ప్రజల్ని కాలుష్యం బారి నుండి కాపాడాలని లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఏసోబు, డి.కుమార్, జి.రాజు దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794